# అర్థశాస్త్రము

1. పరిమితులు, ప్రత్యామ్నాయ ఉపయోగాలు గల వనరులను వాడుకొని మానవులు తమ కోరికలను సంతృప్తిపరచుకొను విధానాన్ని అధ్యయనం చేసేది
(అర్థశాస్త్రం)
2. ఎంపికలను చేసే నిర్ణయాల్లో తోడ్పడే పద్ధతి లేక ఆలోచనా విధానం తెల్పే శాస్త్రం (అర్థశాస్త్రం)
3. కొరతగా ఉండికోరికలను సంతృప్తిపరచే వస్తువులను ఏమంటారు (ఆర్థిక వస్తువులు)
4. అందరుకోరిన మొత్తం కన్నా తక్కువగా లభించే వస్తు సేవలను ఏమంటారు (కొరత వస్తుసేవలు)
5. దేశమందలి ఉత్పత్తి కారకాలన్నింటిని కలిపి ఏమంటారు
(దేశ వనరులు)
6. వనరులను లేక ఉత్పత్తి కారకాలను వాడే వస్తువుల సేవలుగా మార్చడాన్ని ఏమంటారు (ఉత్పత్తి
7. ఉత్పత్తికి తోడ్పడు వస్తువులు, సేవలన్నియు కలిపి ఏమంటా
(ఉత్పత్తి కారకాలు
8. ఉచితంగా లభించని వస్తువును ఏమంటారు
(కొరత వస్తువు
9. మానవులు కోరే మొత్తము కన్న ఏ ఖర్చు లేకుండా అధిక సంఖ్యలో లభించే వస్తువులను ఏమంటారు
(ఉచిత వస్తువులు
10. సార్వజనిక వస్తువులకు ఉదాహరణలేవి
(వీధి దీపాలు, పదాలు, విమాన, నౌకాదళ సైన్యాలు మొ॥వి
11. పబ్లిక్ వస్తువులన్నింటిని ఎవరు సమకూరుస్తారు

(ప్రభుత్వం)

మార్కెటులో ధర చెల్లించి, క్రయ విక్రయ పద్ధతిపై పొందగల్గే ఆర్థిక వస్తువులన్నింటిని ఏమంటారు (ప్రైవేటు వస్తువులు)

ప్రైవేటు వస్తువులకు ఉదాహరణలేవి (బ్రెడ్డు, కారులు, కాఫీ, పాదరక్షలు మొ॥వి)

ఆర్థిక వస్తువులేవి (పబ్లిక్ మరియు ప్రైవేటు వస్తువులు)

ప్రజలు కోరే వస్తువులను ఉత్పత్తి చేయుటకై వనరులను అత్యుత్తమ పద్ధతిలో వాడుకోవడాన్ని ఏమంటారు (ఆర్థిక సామర్థ్యం)

ప్రజలు కోరే అవసరాలు, దేశంలో లభించే ఆర్థిక వనరులు, సాంకేతిక పరిజ్ఞాన లబ్ధిని ఏవి జరుపబడతాయి (ఉత్పత్తులు)

ప్రతి వ్యక్తి తనకు నచ్చిన జీవనశైలిని, ఇష్టపడు వృత్తి చేపట్టే హక్కును గల్గి ఉండటాన్ని ఏమంటారు (ఆర్థిక స్వేచ్ఛ)

ఉత్పత్తి కార్యకలాపంలో పాల్గొనే వారందరిని ఏమంటారు (ఉత్పత్తిదారులు)

వనరులను వస్తువులుగా మార్చే విధానాన్ని ఏమంటారు (వస్తూత్పత్తి)

వస్తువులను ఉత్పత్తిచేసే వారిని ఏమంటారు (ఉత్పత్తిదారుడు)

వస్తువులను వినియోగదారులకు అందించే వారిని ఏమంటారు (వర్తకులు)

వస్తువు లేక సేవను ఉపయోగించుకొను ప్రతి వ్యక్తిని ఏమంటారు (వినియోగదారుడు)

ఉత్పత్తిదారు నుండి వస్తువులను కొని నగరాల్లో చిల్లర వర్తకులకు వానిని విక్రయించే వారిని ఏమంటారు (టోకు వర్తకులు)

4. చిల్లర వర్తకులు విక్రయించే ధరను ఏమంటారు (చిల్లర ధర)

5. చిల్లర వర్తకులు పొందే లాభం అనగా (టోకు ధర, చిల్లర ధరల మధ్య భేదం)

6. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల పరిధిలో ప్రజల కార్యకలాపాలకు మార్గదర్శకంగా ఉండు నియమ చట్టాలను రూపొందించే వ్యవస్థ (ప్రభుత్వ)

7. ఉత్పత్తి, వినియోగ సంబంధ నిర్ణయాలు ప్రైవేటు వ్యక్తులు వదిలితే అనగా భూమి, భవనాలు, యంత్రాల వల్ల ఆస్తిని కల్గి ఉండే హక్కు, వాటిని కొనగలిగే హక్కు, విక్రయించే హక్కులు ప్రైవేటు వ్యక్తులకు వదిలి ప్రభుత్వం ఈ విషయాలలో జోక్యం చేసుకోకపోవడాన్ని ఏమంటారు (పెట్టుబడిదారీ వ్యవస్థ లేక స్వేచ్ఛాయుత మార్కెట్ వ్యవస్థ)

28. ప్రభుత్వమే అన్నింటిలో తన ప్రమేయాన్ని పెంచుకొని భూమి, భవనాలు, యంత్రాలపై యాజమాన్యం కలిగియుండి, ఆర్థిక కార్యకలాపాలను ప్రణాళికబద్ధం చేసినప్పుడు దానిని ఏమంటారు (సామ్యవాద వ్యవస్థ)

29. ఉత్పత్తికై వాడుకొనే ద్రవ్యాన్ని ఏమంటారు (మూలధనము)

30. మూలధనానికి కొత్తగా కొంత అదనపు మూలధనాన్ని చేర్చడాన్ని ఏమంటారు (పెట్టుబడి)

31. కొత్త మూలధన ఉత్పత్తికై చేసిన వ్యయాన్ని ఏమంటారు (మూలధన విలువ)

32. ఏది లేనప్పుడు వస్తువులు సేవల ఉత్పత్తిని నియంత్రించడం జరుగదు (వ్యవస్థాపనం)

33. ఎక్కువమంది కలిసి ఎద్ద మొత్తంలో మూలధనాన్ని సేకరించి వ్యాపార ప్రారంభానికి ప్రయత్నించడాన్ని ఏమంటారు (వ్యవస్థాపనం)

34. ఉత్పత్తితో సహా అన్ని కార్యక్రమాలను కంపెనీ వ్యవస్థీకరించడాన్ని ఏమంటారు (అంతరంగిక వ్యవస్థాపనం)

35. ఇద్దరు లేక అంతకన్న అధిక సంఖ్యలో వ్యక్తులు కలిసి వ్యాపారాన్ని ప్రారంభించడాన్ని ఏమంటారు (వ్యాపార నిర్వహణం)

36. అంతరంగిక వ్యవస్థాపనకు ఉదాహరణలేవి (జట్టులు, బహుళ విభాజిత రూపాలు)

37. వ్యాపార నిర్వహణకు ఉదాహరణలేవి (ప్రొపైటరు విధానం, భాగస్వామ్యము, కార్పొరేషన్, సహకార సంఘం)

38. ఉత్పత్తికారకాలను ఏకీకృతమొనర్చి ఉపయోగకరములైన వస్తువులు సేవలుగా మార్చుటకు అవసరమగు జ్ఞానాన్ని ఏమంటారు (సాంకేతిక పరిజ్ఞానం)

39. దేనిలో ఇరువురు లేక అంతకన్న అధిక సంఖ్యలో వ్యక్తులు సభ్యులుగా ఉంటారు (భాగస్వామ్యంలో)

40. వ్యాపారానికై కావలసిన పెట్టుబడిని, వాటాలుగా (షేర్సగా) విభజించి వాటిని ఎంపికచేసిన ఏదో కొద్ది మందికి గాని, ప్రజలకి గాని అమ్మి ఆ ధనంతో వ్యాపార వ్యవస్థను నిర్వహించడాన్ని ఏమంటారు (జాయింట్ స్టాక్ కంపెనీ)

41. ఉత్పత్తికి ఉపయోగించే మానవ శారీరక, మానసిక నైపుణ్యాలను ఏమంటారు (శ్రమ)

42. ఉత్పత్తి కార్యక్రమాన్ని చేపట్టడానికి వాడే ద్రవ్యాన్ని ఏమంటారు (మూలధనం)

43. అదివరికే ఉన్న మూలధనానికి సరికొత్తగా కొంత మూలధనాన్ని చేరిస్తే దాన్ని ఏమంటారు (పెట్టుబడి)

44. ఉత్పత్తితో సహా కంపెనీ తన కార్యకలాపాలన్నింటిని

వ్యవస్థీకరించడాన్ని ఏమంటారు

(వ్యవస్థాపనం)

45. కొత్త వస్తువులను, కొత్త పద్ధతుల్లో ఉత్పత్తి చేయువారిని ఏమంటారు (ఉద్యమకారులు)

46. వ్యక్తి వస్తువు కొనడానికి ఆసక్తిని చూపిన మొత్తాన్ని ఏమంటారు (డిమాండు పరిమాణం)

47. ధర తక్కువగా ఉన్నప్పుడు వ్యక్తులు పెద్ద మొత్తంలో కొనడానికి ఆసక్తి చూపే సూత్రమేమి (డిమాండు సూత్రము)

48. ప్రతి ధరకు వినియోగదారుడు చేసే డిమాండుకు సంబంధం ఉంటుందని తెల్పునది (డిమాండు వక్రరేఖ)

49. ధరకు, డిమాండుకు గల సంబంధాన్ని ఏమంటారు

(ఫల సంబంధం)

50. డిమాండు వక్రరేఖ దేనిని సూచిస్తుంది

(ఫల సంబంధాన్ని)

51. మార్కెట్‌లో వినియోగదారులకు అమ్మజూపిన వస్తువుల పరిమాణంను ఏమంటారు (సరఫరా)

52. ఉత్పత్తి చేయబడు మొత్తం ఉత్పత్తి కారకాలు దేనిపై ఆధారపడి ఉంటుంది

(సరఫరా వాటి ధరలు, ఉత్పత్తి సాంకేతికాంశాలపై)

53. సరస్పరం ఒకశక్తిని మరోశక్తి ఎదిరించే స్థితి విశ్రాంతి స్థితిని పొంది ఆ శక్తుల మధ్య సమత్వం ఏర్పడినపుడు ఏమి ఏర్పడుతుంది (సమతౌల్యం)

54. నిర్ణీత ధరకు ఉత్పత్తిదారులు, వినియోగదారుల మధ్య వస్తువులు సేవల మార్పిడిని ఏమంటారు

(మార్కెట్)

55. ద్రవ్యంతో కాకుండా వస్తువుల మార్పిడి జరిగితే దానిని ఏమంటారు (వస్తు మార్పిడి)

56. ఒక యూనిట్ వస్తువు లేక సేవను పొందడానికి అవసరమగు ధనానికి ఏమని పేరు (ధర)

57. అమ్మకం కొరకు మార్కెట్‌లో సిద్ధంగా ఉంచిన వస్తువులు సేవలను ఏమంటారు (సరఫరా)

58. ఉత్పత్తి, ఉత్పత్తి సాంకేతికాలు, వనరుల ధరలు, మార్కెట్‌లో అమ్మకందారుల సంఖ్య వస్తువుకు మార్కెట్‌లో ఆశించిన ధరపై ఆధారపడు వాటిని ఏమంటారు

(సరఫరా నిర్ణయకాంశాలు)

59. పరస్పరం ఎదిరించుచున్న శక్తుల మధ్య సమతూక పరిస్థితి ఏర్పడుట ద్వారా ధరలో విశ్రాంతి స్థితి గోచరించడాన్ని ఏమంటారు (సమతౌల్య ధర)

60. వినియోగదారులు చెల్లించుటకు ఇష్టపడిన ధర, ఉత్పత్తిదారులు అమ్ముటకు ఇష్టపడిన ధర ఒకటే అయి డిమాండు, సరఫరా శక్తుల మధ్య సమతూక పరిస్థి ఏమంటారు (సమౌతల్య ధ

61. భూమికి యజమాని పొందే ప్రతిఫలాన్ని ఏమంటారు

(భాటక

62. ఉత్తమ ఉత్పత్తి కారకాన్ని దానికన్న నిమ్న స్థితిలో ఉ ఉత్పత్తి కారకాన్ని వాడినపుడు లభించే అధిక ఉత్ప ఏమంటారు (భాటక

63. శారీరక, మానసిక నైపుణ్యాలను వాడి సంపాదించే శ్రామిక ఆదాయాన్ని ఏమంటారు (వేతన

64. వస్తువులు సేవల ఉత్పత్తికై వాడిన మూలధనానికి చెల్లి ధరని ఏమంటారు (వ

65. అప్పు తెచ్చుకొని మూలధన సామాగ్రిని కొన్నపుడు ఆ అప్పు చెల్లించే వడ్డీని, దాన్ని ........... అంటారు

(మూలధన ధ

66. ఉద్యమదారునకు వర్తకాన్ని చేపట్టినందుకు గాని ఇ బహుమతిని ఏమంటారు (లాభ

67. అర్ధశాస్త్రము అనునది ఏ గ్రీకు పదాల నుండి వెలువడిన (Oikou, Nomos)

68. వినియోగదారుడు, ఆర్థిక సంస్థ, ఉత్పత్తి కారకాలు మొదల వ్యక్తి విభాగాల గురించి చర్చించే శాస్త్రమేది

(సూక్ష్మ అర్థశాస్త్రము లేక ధరల సిద్ధాంత

69. Micro అను ఆంగ్లపదము ఏ గ్రీకు పదము నుం ఉద్భవించింది (Mikros

70. Macro అను ఆంగ్లపదము ఏ గ్రీకు పదము నుం ఉద్భవించింది (Macros

71. ఒక దేశములోని మొత్తము ఆర్థిక కార్యకలాపాలను గురిం అధ్యయనము చేయు శాస్త్రము (స్థూల అర్థశాస్త్రమ

72. ఒక దేశములోని అందరి వ్యక్తుల ఆదాయముల మొత్త ఏమంటారు (జాతీయాదాయమ

73. వ్యాపార సంస్థలకు గృహరంగాలు చెల్లించేది .... కు ఆదాయ (సంస్థల)

74. పెట్టుబడికి లభించే ప్రతిఫలం ఏది (వ

75. కార్మికునికి లభించే ప్రతిఫలం ఏది

(శ్రమకు చెల్లించే వేతన

76. భూమికోసం చెల్లించే ప్రతిఫలం ఏది (భాటకం

77. ఉద్యమదారుని వ్యవస్థాపనా కృషికి చెల్లించే ప్రతిఫలం ఏ

(లాభం

78. ఒక సంవత్సర కాలములో ఒక దేశములో ఉత్పత్తి చేయబడి వస్తు సేవల విలువను ఏమంటారు (జాతీయాదాయమ

79. ఒక సంవత్సరకాలములో ఒక దేశంలో ఉత్పత్తి చేయబడి

అన్ని అంత్యవస్తు సేవల విలువను ఏమంటారు (స్థూల జాతీయోత్పత్తి)

ఒక వస్తువు ధరలో దాని ఉత్పత్తి ఖర్చు ఏ పన్నుకు చేరుతుంది (పరోక్ష పన్ను)

మనదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశములల కొన్ని చోట్ల ఉత్పత్తిదారులకు సహాయము చేయుటకు ప్రభుత్వము వారికి ఉత్పత్తి కారకములను మార్కెట్ ధరలకన్నా ఎక్కువ ధరకు కొనుటకు ప్రోత్సహించడాన్ని ఏమంటారు (సబ్సిడీ విధానం)

ఒక దేశంలో ఉత్పత్తి కాబడిన అంతిమ వస్తువు సేవల మొత్తము విలువను ఏమంటారు (స్థూల దేశీయోత్పత్తి)

ఉత్పత్తి కారకాల దృష్ట్యా స్థూల జాతీయోత్పత్తి నుంచి విదేశాల నుంచి వచ్చు ఆదాయమును తీసివేయగా వచ్చునది (ఉత్పత్తికారకాల దృష్ట్యా స్థూల దేశీయోత్పత్తి)

స్థూల దేశీయోత్పత్తి నుండి తరుగుదలను తీసివేసి వచ్చునది (నికర దేశీయోత్పత్తి)

స్థూల జాతీయోత్పత్తి నుండి, తరుగుదలను తీసివేస్తే వచ్చునది (నికర జాతీయోత్పత్తి)

ఉత్పత్తికారకాల దృష్ట్యా నికర జాతీయోత్పత్తి అనగా (జాతీయ ఆదాయము)

నామమాత్రపు స్థూల జాతీయోత్పత్తిని ధరల సూచిక భాగించగా వచ్చునది (వాస్తవ స్థూల జాతీయ ఉత్పత్తి)

ఒక నిర్ణీత కాలంలో గుణాత్మకమైన పెరుగుదలను కనిపిస్తే దాన్ని ఏమంటారు (ఆర్థిక పెరుగుదల)

ఒక సంవత్సరములో ఒకదేశము యొక్క తలసరి ఆదాయమును ఆ సం॥రంలోని దేశ జనాభా భాగించగా వచ్చునది (తలసరి ఆదాయము)

నగరీకరణ అనగా (నగర జనాభా పెరుగుట)

తక్కువ జననరేటు దేనికి సూచిక (అభివృద్ధికి సూచిక)

ఎక్కువ మరణరేటు దేనికి సూచిక (అభివృద్ధికి సూచిక)

శిశుమరణ రేట్లలో తగ్గుదల దేనిని సూచిస్తుంది (ఆర్థికాభివృద్ధి)

విద్య, ఆరోగ్యము, మౌలిక సదుపాయం కోసం ప్రభుత్వం పెట్టిన ఖర్చులను ఏమంటారు (ప్రభుత్వ వ్యయం)

ప్రభుత్వము ఆదాయ మార్గాలకై పౌరుల నుండి రాబట్టిన ధనాన్ని ఏమంటారు (ప్రభుత్వ రాబడి)

పన్నుదారుని లబ్ధితో సంబంధము లేకుండా చేయు నిర్బంధ చెల్లింపులను ఏమంటారు (పన్నులు)

పన్నుల వర్గీకరణ దేనిమీద ఆధారంగా విధించబడుతుంది (పన్ను ఎవరిమీద విధంచబడింది, ఎవరు కడుతున్నారు)

98. ప్రత్యక్ష పన్నులకు ఉదాహరణ (ఆదాయపు పన్ను, ఆస్తి పన్ను)

99. పరోక్ష పన్నులకు ఉదాహరణ (కస్టమ్ సుంకాలు, ఎక్సైజు సుంకాలు, అమ్మకపు పన్ను, వినోదపు పన్ను మొ॥వి)

100. పరోక్షపన్ను తొలి ప్రభావం ఎవరి మీద పడుతుంది (ఉత్పత్తిదారునిపై)

101. పరోక్షపన్ను అంతిమ ప్రభావం ఎవరిమీద పడుతుంది (వినియోగదారుని పై)

102. కేంద్ర ప్రభుత్వం విధించే పన్నులను ఏమంటారు (కేంద్ర పన్నులు)

103. రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్నులను ఏమంటారు (రాష్ట్ర పన్నులు)

104. ఏ పన్ను విధింపులో అంతిమ, తొలి ప్రభావం ఒకరిపైనే ఉంటుంది (ప్రత్యక్ష పన్ను)

105. ప్రభుత్వ వయ్యయము యొక్క ఆశయము ఏమి (సామాజిక ప్రయోజనము)

106. కేంద్ర పన్నులకు ఉదాహరణ (వ్యక్తిగత ఆదాయపు పన్ను, కార్పోరేషన్ పన్ను, ఎస్టేట్ సుంకం, సంపద పన్ను మొ॥వి)

107. కేంద్ర ప్రభుత్వం వస్తువలు ఎగుమతి, దిగుమతులపై విధించే పరోక్షపన్ను ఏమి (కస్టమ్స్ పన్ను)

108. కేంద్రప్రభుత్వం ఉత్పత్తి కాబడిన లేదా తయారుచేయబడిన వస్తువులపై విధించే పన్ను ఏమి (ఎక్సైజ్ పన్ను)

109. రాష్ట్ర పన్నులకు ఉదాహరణ ఏమి (వృత్తిపన్ను, ఆస్థిపన్ను, భూరాబడి పన్ను, ఇంటిపన్ను, స్టాంపు ఫీజు, రిజిస్ట్రేషను పన్ను)

110. ఆదాయపు అంచెలలో సంబంధం లేకుండా ఆదాయానికి అనుపాతంగా విధించే పన్నును ఏమంటారు (అనుపాత పన్ను)

111. ఆదాయము పెరుగుతున్న కొద్దీ పన్నురేటు కూడా పెరిగితే దాన్ని ఏమంటారు (పురోగామి పన్ను)

112. పన్ను విధానము దేశములో దేనిని చూకూర్చునదిగా ఉండాలి (వ్యక్తిగత అసమానతలు తగ్గించి సాంఘిక న్యాయమును చేకూర్చునదిగా)

113. సమతానియమము అనగా(ధనికుడు పేదవానికంటే ఎక్కువ పన్ను చెల్లించడం)

114. ఉత్పాదకతా నియమము అనగా (పన్నులు ఉత్పత్తిని నిరోధించేటట్లు ఉండకూడదు)

115. సౌలభ్య నియమము అనగా (పన్ను విధానము సరళీకృతమై అందరికీ సులభంగా అర్థమయ్యేటట్లు ఉండాలి)

116. ఒక వస్తువుపై అమ్మకపు పన్ను విధిస్తే వినియోగదారుడు చెల్లించే ధర ఏమౌతుంది (పెరుగుతుంది)

117. సాంఘీక, ఆర్థికాభివృద్ధి అంశాలపై ప్రభుత్వం పెట్టిన ఖర్చును ఏమంటారు (అభివృద్ధి వ్యయము)

118. పరిపాలన, దేశ రక్షణ, పోలీసు వంటి అంశాలపై ప్రభుత్వం పెట్టిన ఖర్చుని ఏమంటారు (అభివృద్ధేతర వ్యయము)

119. ప్రభుత్వము యొక్క రోజు వారీ ఖర్చు ఏమంటారు (రాబడి వ్యయము లేక రెవిన్యూ వ్యయము)

120. యుద్ధ సమయములో దేశ రక్షణకై చేయు ఖర్చును ఏమంటారు (రెవిన్యూ వ్యయము)

121. శాంతి సమయములో సైన్యాన్ని పోషించడానికి అయ్యే వ్యయాన్ని ఏమంటారు (మూలధన వ్యయము)

122. రాబోవు ఆదాయము, చేయబోవు ఖర్చులను గురించి చెప్పే కోశ నివేదికను ఏమంటారు (బడ్జెట్)

123. ఆదాయము కంటే వ్యయము ఎక్కువ గా ఉన్న బడ్జెట్‌ను ఏమంటారు (లోటు బడ్జెట్)

124. ఆదాయము కంటే వ్యయము తక్కువ గా ఉన్న బడ్జెట్‌ను ఏమంటారు (మిగులు బడ్జెట్)

125. ఆదాయము, వ్యయాలు సమానంగా ఉన్న బడ్జెట్‌ను ఏమంటారు (సంతులిత బడ్జెట్)

126. కేంద్ర ప్రభుత్వం దేనికి తప్ప అన్ని మంత్రిత్వ శాఖలకు కలిపి ఆర్థిక బడ్జెట్‌ను తయారు చేస్తుంది (రైల్వేలకు)

127. రెవిన్యూ ఖాతాపై నున్న ప్రణాళిక మరియు ప్రణాళికేతర వ్యయముల మొత్తాన్ని ఏమంటారు (రెవిన్యూ వ్యయము)

128. మూలధనము మొత్తముపై ప్రణాళిక మరియు ప్రణాళికేతర వ్యయాల మొత్తాన్ని ఏమంటారు (మూలధన వ్యయము)

129. రెవిన్యూ వ్యయ, రెవిన్యూ ఆదాయముల భేదమును ఏమంటారు (రెవిన్యూ లోటు)

130. రెవిన్యూ, మూలధన పద్ధతిలో మొత్తము వ్యయము, మొత్తము ఆదాయముల బేధమును ఏమంటారు (బడ్జెట్ లోటు)

131. కోశలోటు బడ్జెట్‌లో ఏలోటుగా చూపుతారు (ద్రవ్యలోటు)

132. బడ్జెట్‌లోటు ఋణాలు ఇతర అప్పుల మొత్తము (కోశలోటు)

133. కోశలోటు, వడ్డీ చెల్లింపుల భేదమును ఏమంటారు (ప్రాథమిక లోటు)

134. వస్తుమార్పిడి పద్దతికి మరియొక పేరు (బార్టరు పద్ధతి)

135. మార్పిడి మాధ్యముగా, విలువల కొలమానము అందరిచేతా అంగీకరించబడేది ఏది (ద్రవ్య

136. అన్ని వస్తు సేవల విలువలను కొలిచే కొలమానమేమి (ద్ర

137. చట్టసమ్మతమైన ద్రవ్యమేమి (న్యాయత్మకమైన టెండరు ద్ర

138. చట్టసమ్మతిలేని ద్రవ్యమేది (ఐచ్ఛిక ద్రవ్య

139. బేరరునకు కొంత నిర్ణీత కాలము తర్వాత కొంత నిర్ణీత వ చెల్లిస్తామని వాగ్దానము చేసే కాగితపు పత్రంను ఏమంటా (బాండు

140. ప్రాంతీయ, జాతీయ భాషలలో వ్రాయబడిన బిల్స్ ఆక్స్చేంజ్‌ను ఏమంటారు (హుండీ

141. భారతదేశంలోని కేంద్ర బ్యాంకును ఏమంటారు (రిజర్వు బ్యా

142. ఇండియాలో కరెన్సీ నోట్లు జారీచేసే హక్కు గలది (రిజర్వు బ్యా

143. భారతదేశంలో రూపాయి నాణాలు జారీచేయు అధికా ఎవరికి కలదు (ఆర్థిక మంత్రిత్వ శా

144. భారతదేశంలోని వ్యాపార బ్యాంకులను నియంత్ర అధికారం కలది (రిజర్వు బ్యా

145. వ్యాపార బ్యాంకులిచ్చు పరపతి (అప్పు) నియంత్రించు (రిజర్వు బ్యా

146. ప్రజలనుండి డిపాజిట్లను స్వీకరిస్తూ, పరిశ్రమ వర్తకులకు, వ్యవసాయానికి, వినియోగదారులకు ద్ర అప్పు ఇచ్చి వారికి అనేక విధములైన సేవలు వ్యవస్థీకృతమైన ఆర్థిక సంస్థ ఏది (వాణిజ్య బ్యా

147. భారతదేశంలో సహకార పరపతి స్వల్పకా, మధ్య ఋణాలు ఎన్ని అంచెల సమాఖ్య వ్యవస్థగా ఉంది (మూడు ర

148. భారతదేశంలో సహకార పరపతి దీర్ఘకాల ఋణాలు అంకెల సమాఖ్యగా ఉంది (రెం

149. చెక్కు అనగా (ఐచ్ఛిక ద్రవ్య

150. భారతదేశంలో ఎప్పటినుండి పంచవర్ష ప్రణాళికలను అ చేయడం ప్రారంభించారు (ఏప్రిల్ 19

151. భారతదేశంలో పారిశ్రామిక విధాన తీర్మాణాన్ని ఎ ప్రవేశపెట్టారు (1948

152. భారత రాజ్యాంగంలో ఎచ్చట సామాజిక, ఆర్థిక విధా నిర్వచించారు (ప్రభుత్వ విధానాలను సూచించే నిర్దేశిక సూత్రాల

153. భారతదేశంలో ఎప్పుడు ప్లానింగ్ కమీషన్‌ను ఏర్పాటు చేశారు (మార్చి 1950లో)

154. వార్షిక ప్రణాళికలు ఏ కాలంలో అమలు పరచారు (1966-69, 1990-92)

155. 1966-69 మధ్య వార్షిక ప్రణాళికలు అమలుచేయుటకు కారణమేమి
(1962 లో చైనాతోను, 1965 లో పాకిస్థాన్ తో యుద్ధాలు జరుగుట వలన)

156. 1990-92ల మధ్య వార్షిక ప్రణాళికలు రూపొందించుటకు కారణమేమి
(కేంద్రంలో తరచుగా ప్రభుత్వాలు మారడం వల్ల)

157. అయిదో పంచవర్ష ప్రణాళికను జనతా ప్రభుత్వ ఎప్పుడు నిలుపు చేసింది (1978)

158. ఎనిమిదవ ప్రణాళికలో స్థూలదేశాయోత్పత్తిలో ఎంతశాతం పెరుగుదల రేటు లక్ష్యంగా నిర్ణయించారు (5.6 శాతము)

159. తొమ్మిదవ ప్రణాళికలో స్థూలదేశీయోత్పత్తిలో ఎంత శాతం పెరుగుదల రేటు లక్ష్యంగా నిర్ణయించారు (7 శాతము)

160. పెట్టుబడీదారి వ్యవసాయ వ్యతిరేక ప్రభావాలను సరిచేసే యత్నంలో ఏ కాలంలో హరితవిప్లవం ప్రకటించారు (1967-68 నుండి 1978-79)

161. నిర్దిష్ట కాలవ్యవధిలో ఎంపిక చేసే రంగాల్లో లక్ష్యసమన్వయ సాధన చేయుట దేని ముఖ్యోద్దేశం (ఆర్థిక ప్రణాళిక)

162. దేని ద్వారా ఆర్థిక నిర్ణయాలను వ్యూహం, యంత్రాంగంతో సమన్వయ పరచడాన్ని ప్రయత్నించవచ్చని చెప్పవచ్చు (హేతుబద్ధ, కేంద్రీకృత నియంత్రణ)

163. దేని ఆధారంగా వృత్తి, వ్యవస్థా నిర్మాణం ఏర్పడుతుంది (వేర్వేరు వృత్తులలో లేదా ఉత్పత్తి కార్యకలాపాలలో పాలుపంచుకునే ప్రజల ఆధారంగా)

164. ఆర్థిక వ్యవస్థలో ఎన్నిరకాల వృత్తిరంగాలు ఉన్నాయి (3, ప్రథమ, ద్వితీయ, తృతీయ రంగాలు)

165. ప్రథమ ఆర్థిక రంగానికి సంబంధించిన అంశాలేవి (వ్యవసాయం, మత్స్యకారవృత్తి, తోటలపెంపకం, గనుల తవ్వకం మొ॥వి)

166. ద్వితీయ రంగంలోని అంశాలేవి
(పెద్ద, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తి కార్యకలాపాలు భవన తదితర నిర్మాణాలు, మూల, వినిమయ, వస్తూత్పత్తి మొ॥వి)

167. తృతీయ రంగానికి సంబంధించిన అంశాలేవి (బ్యాంకింగ్, వాణిజ్యం, ప్రసార సాధనాలు, కంప్యూటర్లు, ప్రభుత్వంలోను, బయటా లభించే ఉపాధి అవకాశాలు)

168. వ్యవసాయం ద్వారా కలిగే జాతీయాదాయం తక్కువుగా ఉన్న దేశం (ఇంగ్లాండు)

169. యాజమాన్య విధానం అనే అంశం ఆధారంగా భారతీయ పరిశ్రమలు ఎన్ని రంగాలుగా విడదీయవచ్చు.
(3, 1. ప్రభుత్వ, 2. ప్రైవేటు, 3. విదేశీ రంగాలు)

170. ఒక సంస్థలో వాటాదారు నియతిని ఏమంటారు (ఈక్విటీ)

171. FERA అనగా (విదేశీ మారక క్రమబద్ధీకరణ చట్టం)

172. FERA చట్టం ఎప్పుడు చేయబడింది (1970)

173. పెట్టుబడి పరిమాణాన్ని బట్టి పరిశ్రమలను ఎన్ని భాగాలుగా గుర్తించారు (3, 1. భారీతరహా రంగం, 2. చిన్న తరహా

| పంచవర్ష ప్రణాళికలు | కాలము (ప్రకటన కాలం) | ప్రాధాన్యత అంశము |
|---|---|---|
| 1. మొదటి పంచవర్ష ప్రణాళిక | 1951-56 | వ్యవసాయం, జాతీయాదాయంలో స్థిరమైన పెరుగుదలకు, నీటిపారుదలకు |
| 2. రెండవ పంచవర్ష ప్రణాళిక | 1956-61 | పరిశ్రమలు, ముఖ్యంగా భారీ పరిశ్రమలకు, నీటిపారుదల |
| 3. మూడవ పంచవర్ష ప్రణాళిక | 1961-66 | స్వయం సమృద్ధి సాధించుట, వ్యవసాయం |
| 4. నాల్గవ పంచవర్ష ప్రణాలిక | 1969-74 | గరీబీ హఠావో నినాదంలో పేదరిక నిర్మూలన |
| 5. ఐదవ పంచవర్ష ప్రణాళిక | 1974-78(79) | పేదరిక నిర్మూలన, స్వయం సమృద్ధి పాలన |
| 6. ఆరవ పంచవర్ష ప్రణాళిక | 1978-83;1980-85 | పేదరిక నిర్మూలన, స్వయం సమృద్ధి పాలన |
| 7. ఏడో పంచవర్ష ప్రణాళిక | 1985-90 | ఆహారోత్పత్తి, ఉపాధికల్పన, ఉత్పాదకత, నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి |
| 8. ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక | 1992-97 | ఉపాధి కల్పన, జనాభా నియంత్రణ, సార్వత్రిక విద్య, త్రాగునీరు, అవస్థాపన రంగాలను ధృడపర్చడం) |
| 9. తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక | 1997-2002 | సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి |
| 10. పదవ పంచవర్ష ప్రణాళిక | 2002-2007 | |

రంగం, 3. అల్ప తరహారంగం)

174. చిన్నతరహా పరిమితి కన్నా అధిక మూలధనం పెట్టుబడి కలవాటిని ఏ పరిశ్రమలు అంటారు (పెద్ద తరహా పరిశ్రమలు)

175. 35 లక్షల పెట్టుబడికి మించని మూలధనం పెట్టుబడిగా గల పరిశ్రమలను ఏమంటారు (చిన్న తరహా పరిశ్రమలు)

176. 5 లక్షలకు పెట్టుబడికి మించని మూలధనం పెట్టుబడిగా గల పరిశ్రమలను ఏమంటారు (అల్ప తరహా పరిశ్రమలు)

177. ఉత్పాదకత ఆధారంగా మనదేశంలో పరిశ్రమలను ఎన్ని భాగాలుగా విభజించారు (4)

అవి : 1. మౌలిక పరిశ్రమలు

2. ఉత్పాదక వస్తువుల పరిశ్రమలు

3. మధ్యతరహా వస్తువుల పరిశ్రమలు

4. వినియోగదారుల వస్తువుల పరిశ్రమలు

178. వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన ఉత్పాదకాలను అందించు పరిశ్రమలేవి (మౌలిక పరిశ్రమలు)

179. వ్యవసాయ పరిశ్రమలకు కావలసిన యంత్ర పరికరాలం దించు పరిశ్రమలేవి (ఉత్పాదక వస్తు పరిశ్రమలు)

180. ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించే వస్తువులను తయారు చేయు పరిశ్రమలేవి (మధ్యతరహా వస్తువుల పరిశ్రమలు)

181. ఏ పరిశ్రమలు తయారుచేసే వస్తువులు ఇతర వస్తువుల ఉత్పత్తికి మాత్రమే ఉపయోగపడతాయి (మధ్యతరహా వస్తువుల పరిశ్రమలు)

182. ఇనుము, ఉక్కు బొగ్గు, రసాయనాలు, సిమెంటు, అల్యూమినియం, ఎరువులు, విద్యుచ్ఛక్తి పరిశ్రమలు ఏ పరిశ్రమ విభాగం క్రిందకు వస్తాయి (మౌలిక పరిశ్రమలు)

183. యంత్రసాధనాలు, ఇంజనీరింగ్ వస్తువులు, విద్యుదుపకరణాలు, ఆటోమోబైల్స్‌కు సంబంధించిన పరిశ్రమలు ఏ పరిశ్రమల విభాగం క్రిందకు వస్తాయి (ఉత్పాదక వస్తు పరిశ్రమలు)

184. పెట్రోలియం, ఉత్పత్తులు, టైర్ పరిశ్రమలు, ప్లాస్టిక్‌లు, ప్లాస్టిక్‌పై ఆధారపడ్డ పరిశ్రమలు ఏ కోవకు చెందుతాయి (మధ్యతరహా వస్తువుల పరిశ్రమలు)

185. తుది వినియోగానికి ఉపయోగపడే వస్తువులను తయారుచేసే పరిశ్రమలు ఏ కోవకు చెందుతాయి (వినియోగదారుల వస్తువుల పరిశ్రమలు)

186. 1994 టెలికమ్యూనికేషన్ విధానం ఈ విధంగా ప్రతిపాదించింది (ప్రైవేటు పెట్టుబడి పెంచడం)

187. ఏ రంగంలో శ్రామికశక్తి ఉపాధి కల్పన జరిగితే ఆధునీకరణంగా. గుర్తించవచ్చు (ద్వితీయరంగం)

188. సాధారణంగా ద్రవ్య వ్యవస్థలో ఎన్ని విధాలైన ద్రవ్య ఉంటుంది (మూడు అవి 1. పారిశ్రామిక ద్రవ్యం, 2. వ్యవసాయ ద్రవ్యం, 3. ప్రభుత్వ ద్రవ్యం)

189. పరిశ్రమలకు, వ్యాపారులకు అవసరమైన నిధులను సమకూర్చే ద్రవ్యం (పారిశ్రామిక ద్రవ్యం)

190. వ్యవసాయం, దాని సంబంధమైన రంగాలలో అవసరమైన నిధులను సమకూర్చే ద్రవ్యం ఏది (వ్యవసాయ ద్రవ్యం)

191. ప్రభుత్వ వ్యయానికి దోహదపడే నిధులను సమకూర్చే ద్రవ్యం ఏది (ప్రభుత్వ ద్రవ్యం)

192. మనదేశంలో ద్రవ్యాధికారం గల కేంద్ర బ్యాంకు ఏది (రిజర్వు బ్యాంకు)

193. మనదేశంలో ద్రవ్య సరఫరా, క్రెడిట్ ఏ బ్యాంకు అధీనంలో ఉంటుంది (రిజర్వు బ్యాంకు)

194. విదేశీధనం లావాదేవీలు నిర్వహించే బ్యాంకులన్నింటిని ఏ వేటిగా పరిగణిస్తారు (షేడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులుగా)

195. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఏ చట్టంలోని నిబంధనలను పాటిస్తాయి (చట్టం 1934 లో రెండో షెడ్యూల్డ్ లోని నిబంధనలను)

196. మనదేశంలోని బ్యాంకులన్ని ఏ బ్యాంకు నియమాలకు ప్రవర్తనావళికి లోబడి ఉంటాయి (రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా)

197. బ్రిటిషు వాళ్ళు రాక పూర్వం భారతదేశంలో ఏ ఆర్థిక వ్యవస్థ ఉండేది (స్వయం సంపూర్ణ గ్రామీణ సామూహిక ఆర్థిక వ్యవస్థ)

198. 17, 18 శతాబ్దాలలో గ్రామీణ భారతదేశపు వస్తువుల ముఖ్యమైన కొనుగోలు దార్లలో ఏ ఖండపు దేశాలు అగ్రస్థానంలో ఉన్నారు (యూరప్)

199. ఈస్ట్ ఇండియా కంపెనీ మనదేశంలో ఏ నాటి రాజకీయాధికారాన్ని చేజిక్కించుకుంది (1957)

200. ఏ యుద్ధం తర్వాత భారతదేశంలో బ్రిటిషు పాలనను నెలకొల్పే కార్యక్రమాన్ని ఈస్ట్ఇండియా కంపెనీ పూర్తిచేసింది (1858 లోని ప్లాసీ యుద్ధం)

201. పారిశ్రామిక విప్లవం ముఖ్యముగా ఏ విషయాలలో తీవ్రమైన మార్పులు తీసుకొచ్చింది (వస్తువుల ఉత్పత్తి, వ్యవసాయం, పశుపాలన, రవాణా మొ॥వి)

202. బ్రిటిషువారు భారతదేశాన్ని దోపిడీ చేయుటను, డి. ఆర్ గాడ్గిల్ ఏమన్నారు. (ఆర్థిక పీల్చివేత లేదా ఎకనామిక్ డ్రెన్)

203. బ్రిటిషు వారు భారతదేశాన్ని దోపిడి చేయుటను దాదాబాయ్ నౌరోజి ఏమని వర్ణించారు
(ఆర్థిక సంపద కొల్లగొట్టడం లేక ఎకనామిక్ ప్లండర్)

204. బ్రిటిషు వాళ్ళు తమ పాలనలో ఆర్థికంగా భారతదేశాన్ని పీల్చి పిప్పిచేసిన ముఖ్యమైన విధానం ఏమి
(నూతన కౌల్దారీ వ్యవస్థ)

205. బ్రిటీషు పాలనలోని భారతదేశాన్ని ప్రపంచ పెట్టుబడీదారీ వ్యవస్థలో సమైక్యపరచడం వల్ల కల్గిన దక్షిణ ఆర్థిక ఫలితాలేవి
1. వ్యవసాయ వాణీజ్యీకరణ, తోటల పెంపకం, జనుము మొదలైన వ్యవసాయ ఆధార పరిశ్రమ అభివృద్ధి
2. యంత్రాల ద్వారా తయారయిన వస్తువులను బ్రిటీషు వారు ఎగుమతి చేయడం వల్ల దేశీయ ఉత్పత్తులకు తీవ్రపోటీ, బ్రిటీష్ ఎగుమతులను ప్రోత్సహించడానికి దేశీయ వస్త్ర పరిశ్రమ, ఇతర వృత్తుల మీద ఆధారపడిన పరిశ్రమలనూ అణగదొక్కడానికి వివక్షతతో కూడిన పన్నుల విధానం.
3. వాస్తవ తలసరి ఆదాయం విపరీతంగా పడిపోయి జీతాల స్థాయి తగ్గిపోయింది. నిరుద్యోగుల సంఖ్య పెరిగింది.

206. చేతిపనులు, భారీ గ్రామీణ పరిశ్రమలైన చేతినేత, బీడి, అగరబత్తి తయారీ మొదలైనవి ఏ రంగంలోకి వస్తాయి
(అవ్యవస్థీకృత రంగం)

207. ఒక నిర్వచనీయ పద్ధతిలో ఉత్పత్తి, ఉపాధి కల్పన చిన్న భారీపరిశ్రమ, వ్యవసాయ రంగాలన ఏ రంగంగా చెప్తారు
(వ్యవస్థీకృత రంగం)

208. భారతదేశంలో శ్రామికుల సంఖ్య ఉత్పత్తి ఏ ఆర్థిక రంగంలోకి ఎక్కువగా ఉన్నాయి (అవ్యవస్థీకృత రంగం)

209. కుటీర, చిన్నతరహా, అల్ప పరిశ్రమలను ఏ ఆర్థిక వ్యవస్థలో భాగం వ్యవహరిస్తారు (అవ్యవస్థీకృత రంగం)

210. వాహనాలు, రసాయనాలు, యంత్రపరికరాలు, ఇంజనీరింగ్ వస్తువులు, వస్త్రాలు, టి.వి, కంప్యూటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ మొదలైనవి ఏ రంగంలోకి వస్తాయి
(వ్యవస్థీకృత రంగం)

211. భారతదేశ వ్యవసాయ రంగం ప్రధానంగా దేనిమీద ఆదారపడి ఉంటుంది (వర్షపు నీటిమీద)

212. జూన్ సెప్టెంబర్ మాసాల మధ్య వచ్చే ఏ ఋతుపవనాల వల్ల వ్యవసాయ రంగానికి అవసరమైన వర్షాలు లభిస్తున్నాయి
(నైరుతి ఋతుపవనాల వల్ల)

213. దేశంలో అధిక సంఖ్యలో పట్టణాల పెరుగుదల దేనిని సూచిస్తుంది
(పట్టణీకరణను లేదా అర్బనైజేషన్)

214. ఆధునీకరణకు సూచకంగా దేన్ని గుర్తించడం వల్ల అది ఆర్థిక సంపదను ప్రతిబింబిస్తుంది (అర్బనైజేషన్)

215. 1951 లో భారతదేశంలో అక్షరాస్యత శాతం ఎంత
(18.3%)

216. 1981 లో భారతదేశంలో అక్షరాస్యత శాతం ఎంత
(43.6%)

217. 1991 లో భారతదేశంలో అక్షరాస్యత శాతం ఎంత
(52.2%)

218. 2001 లో భారతదేశంలో అక్షరాస్యత శాతం ఎంత
(64.38%)

219. దేనిద్వారా ఉన్నత సామాజిక వర్గాలను సృష్టించారు
(వలస పాలన, వలస వ్యవస్థ తరుపున పోరాడటానికి చట్ట నిర్మాణం ద్వారా)

220. యజమానులు కౌలుదార్లను యథేచ్ఛగా దోపిడీ చేసే అవకాశం ఏ వ్యవస్థలో ఉంది (జమీందారి వ్యవస్థ)

221. ఎవరి ప్రోత్సాహంతో ఈస్ట్ ఇండియా కంపెనీ అప్పటి వరకూ ఉన్న సుంకర్లను భూయజమానులుగానూ, నిజమైన భూ యజమానులను కౌలుదార్లుగా మార్చింది
(లార్డ్ కార్న్‌వాలీస్)

222. ఏ వ్యవస్థలో భూమి ఒక చిన్న కుటుంబాల సమూహానికి చెంది ఉంటుంది (మహల్వారీ వ్యవస్థలో)

223. ఏ వ్యవస్థలో భూమి విడి విడి వ్యక్తులకు చెంది ఉంటుంది
(రైత్వారీ వ్యవస్థలో)

224. సంపద, ఆస్తుల నుండి పొందిన ఆదాయాన్ని సాధారణంగా ఏమంటారు
(అసంపాదిత ఆదాయం లేక అన్‌ఎర్న్‌డ్ ఇన్‌కం)

225. శ్రమ, పనిద్వారా పొందిన ఆదాయాన్ని ఏమంటారు
(సంపాదిత ఆదాయం లేక ఎర్న్‌డ్ ఇన్‌కం)

226. దేశ జాతీయ ఆదాయాన్ని దేశ జనాభాతో భాగిస్తే వచ్చే ఆదాయాన్ని ఏమంటారు (తలసరి ఆదాయం)

227. ఏ వ్యవస్థలో భూమి ప్రభుత్వానికి పన్ను కట్టే కుటుంబాల ఒక చిన్న సమూహం యజమాన్యంలో ఉంటుంది
(మహల్వారీ వ్యవస్థ)

228. ఏ వ్యవస్థలో భూమి ప్రభుత్వానికి పన్ను కట్టడం అనేవి విడి విడి వ్యక్తులకు చెంది ఉంటుంది
(రైత్వారీ వ్యవస్థ)

229. జాతీయ ఆదాయ పంపిణీ సమంగా ఉండాలంటే అది ఏ విధంగా ఉండాలి
(అన్ని వర్గాలకు సమానంగా)

230. ఒకదేశ ఆదాయ పంపిణీ అసమానత్వాన్నీ సూచించే వక్రరేఖ ఏది (లారెంజ్ వక్రరేఖ)

231. లారెంజ్ వక్రరేఖలో X అక్షం మీద ఏమి తీసుకొంటారు
(జాతీయాదాయాన్ని పొందే కుటుంబాల సంచయిక మొత్తం)

232. లారెంజ్ వక్రరేఖలో Y అక్షం మీద ఏమి తీసుకొంటారు
(సంచయిక మొత్తం ఆదాయ శాతాన్ని)

233. లారెంజ్ వక్రరేఖలోని OD అన్న కర్ణరేఖ దేనిని సూచిస్తుంది

(ఆదాయ సమపంపిణీరేఖ లేక లైన్ ఆఫ్ ఈక్వల్ డిస్ట్రిబ్యూషన్)

234. ఎప్పుడు ఆదాయ సమపంపిణీరేఖ, లారెంజ్ వక్రరేఖలు ఒకటిగా ఉంటాయి (దేశంలో ఆదాయ అసమానతలు లేకపోయినట్లయితే)

235. లారెంజ్ వక్రరేఖలో భేదస్థానాలకు కలుపుతూ ఆదాయ పంపిణీ రేఖకు దిగువన గీసే రేఖను ఏమంటారు (ఆదాయవాస్తవ పంపిణీ రేఖ లేక లారెంజ్ వక్రరేఖ)

236. లారెంజ్ వక్రరేఖ చిత్రంలో ఆదాయ సమపంపిణీ రేఖ, లారెంజ్ వక్రరేఖల నడుమ ఉన్న స్థలం దేనిని తెలుపుతుంది (ఆదాయ అసమానత్వ స్థాయిని)

237. 1989-90 కి దారిద్ర్యరేఖకు దిగువన ఎంత శాతం మంది ఉన్నారు (35.5%)

238. ఐక్యరాజ్య సమితి 1986 లో ఎన్ని దేశాలను నిమ్న ఆదాయదేశాలుగా వర్గీకరించింది (144)

239. O.E.C.D అనగా (ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ)

240. ప్రపంచ బ్యాంకులో 1995 నాటికి ఎన్ని డాలర్లకంటే తక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలను నిమ్న ఆదాయదేశాలుగా వర్గీకరించింది (765)

241. 1994 లో ఎన్ని దేశాలను నిమ్నదేశాలుగా ప్రకటించారు (49)

242. 1995 లో ఎన్నిదేశాలను మధ్య ఆదాయ దేశాలుగా ప్రకటించింది (58)

243. 1995 లో ఎన్నిదేశాలను ఉన్నత ఆదాయ దేశాలుగా ప్రకటించింది (26)

244. 1995 లో భారతదేశ తలసరి ఆదాయం ఎన్ని డాలర్లు (340)

245. 1995 లో పాకిస్థాన్ తలసరి ఆదాయం ఎన్ని డాలర్లు (460)

246. 1995 లో చైనా తలసరి ఆదాయం ఎన్ని డాలర్లు (620)

247. 1995 లో శ్రీలంక తలసరి ఆదాయం ఎన్ని డాలర్లు (700)

248. ఒకదేశం అభివృద్ధి చెందినదా, చెందనిదా అన్నదాన్ని నిర్ధారించేది (తలసరి జాతీయ ఆదాయం)

249. కనీస పరిమాణంలో నిత్యావసర వస్తువుల వినియోగ వ్యయం పరిమాణం (దారిద్ర్యరేఖ)

250. ప్రధాన ఉత్పత్తిరంగాలలో పెద్దసంఖ్యలో ప్రైవేట్ వాణిజ్య సంస్థలు ఉండటాన్ని ఏమంటారు (పెట్టుబడీదారీ ఆర్థిక వ్యవస్థ)

251. వస్తువుల ఉత్పత్తి సరఫరాలను, సేవలను ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహించడాన్ని ఏమంటారు

(సామ్యవాద ఆర్థిక వ్యవ

252. వస్తువుల ఉత్పత్తి సరఫరాలు, సేవలు ప్రైవేటు సంస్థ యాజమాన్యంలోను, ప్రభుత్వ సంస్థల యాజమాన్యంలో ఉండటాన్ని ఏమంటారు (మిశ్రమ ఆర్థిక వ్యవ

253. 1960-61 కి నెలకు ఎంతలోపు ఆదాయం ఉన్నవా దారిద్ర్యరేఖ దిగువన ఉన్నట్లు గుర్తించారు (గ్రామీణ ప్రాంతాలలో 15 రూపాయలు, పట్టణ ప్రాంతాల 20 రూపాయలు)

254. 1977-78 కి నెలకు ఎంతలోపు ఆదాయం ఉన్నవా దారిద్ర్యరేఖ దిగువన ఉన్నట్లు గుర్తించారు (గ్రామీణ ప్రాంతాలలో 65 రూపాయలు, పట్టణ ప్రాంతాల 75 రూపాయలు)

255. 1987-88 కి నెలకు ఎంతలోపు ఆదాయం ఉన్నవా దారిద్ర్యరేఖ దిగువన ఉన్నట్లు గుర్తించారు (గ్రామీణ ప్రాంతాలలో 122.6 రూపాయలు, పట్ట ప్రాంతాలలో 158.3 రూపాయలు)

256. పేదరిక నిర్మూలనకై చేపట్టిన కార్యక్రమాలేవి ?

1. సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం, IRDP
2. జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం, NREP
3. గ్రామీణ కార్మిక ఉపాధి కల్పనా కార్యక్రమం, RLEG
4. జవహార్ రోజ్‌గార్ యోజన, JRY

257. స్వచ్ఛంద నిరుద్యోగం ఏ దేశాలలో ఎక్కువ (అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల

258. ప్రచ్ఛన్న నిరుద్యోగం ఏ దేశాలలో ఎక్కువ (భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల

259. అప్పుడున్న వేతనరేటుకు పనిచేయడానికి సిద్ధం ఉన్నప్ప వ్యక్తులకు పని లభించని స్థితిని ఏమంటారు (అనిచ్ఛాపూర్వక నిరుద్యో

260. అప్పుడు మార్కెట్లో ఉన్న వేతనాల స్థాయి కంటే చాలా ఎ వేతనాలను ఆశించి పనిచేయడానికి ఇష్టపడే వ్యక్తు నిరుద్యోగాన్ని ఏమంటారు (స్వచ్ఛంద నిరుద్యో

261. అనిచ్ఛాపూర్వక, స్వచ్ఛంద నిరోద్యోగాల మధ్య భేదాన్ని మొద గుర్తించిన వారు (జానీమ్ నార్డ్ కీ

262. లాభదాయకమైన ఉపాధి కలిగిన వ్యక్తులు తమ పూ శక్తిమేరకు పనిచేయలేకపోవడనాన్ని ఏమంటారు (ప్రచ్ఛన్న నిరుద్యో

263. మార్కెట్ వ్యవస్థ ఉన్న దేశాలు ముఖ్యంగా అభివృద్ధి చెంద దేశాలలో ఎక్కువగా ఏ సమస్యలను ఎదుర్కొంటున్నాయి (అనిచ్ఛాపూర్వక నిరుద్యోగ సమ

264. స్వయం చాలక పెట్టుబడి ప్రభుత్వ వ్యయం పెరుగుదల ద్వా సార్థక డిమాండును పెంచడం వల్ల నిరుద్యోగాన్ని అరికట్ట

(అనిచ్ఛా పూర్వక నిరుద్యోగం)

5. ఏ నిరుద్యోగుల్ని ఏ పనిలో నుంచి తొలగించినా ఉత్పత్తి స్థాయిలో మార్పు ఉండదు (ప్రచ్ఛన్న నిరుదోయగులను)

6. ప్రచ్ఛన్న నిరుద్యోగుల ఉపాంత ఉత్పత్తిస్థాయి ఎంత (శూన్యం లేక ఋణాత్మకం)

7. భారత గ్రామీణ రంగంలో తీవ్రంగా ఉన్న అనిచ్ఛా పూర్వక నిరుదోయ్యగాలేవి.

(ప్రచ్ఛన్న నిరుద్యోగం, సాధారణ నిరుద్యోగం)

8. భారతదేశంలో జాతీయ నమూనా సర్వే వారానికి ఎన్ని గంటల కంటే తక్కువ పనిచేసే వారిని అల్ప ఉపాధి కలవారిగా గుర్తించింది (14 గంటలు)

9. భారత ప్రభుత్వం గ్రామీణ జనాబాను ఉద్దేశించి చేపట్టిన ఉపాధి కల్పనా కార్యక్రమాలేవి

1. గ్రామీణ పనుల కార్యక్రమము
2. సన్నకారు రైతుల రైతు కూలీల పథకం
3. చిన్నరైతుల అభివృద్ధి సంస్థలు)

70. ఎన్నో ప్రణాళికలో భారతదేశం సమతౌల్య ప్రాంతీయ అభివృద్ధి -అనుస్పష్టమైన విధానాన్ని అవలంబించింది

(3వ పంచవర్ష ప్రణాళిక)

71. భారతదేశంలో ఏ సూచికల ద్వారా ప్రాంతీయ ఆర్థికాభివృద్ధిలో అసమానతల పరిధిని అంచనా వేయడం జరిగింది

(1. ఆ ప్రాంత తలసరి ఆదాయం
2. పారిశ్రామికాభివృద్ధి రేటు
3. వ్యవసాయాభివృద్ధి రేటు
4. అవస్థాపన సౌకర్యాలు కల్పించుకునే, ఉపయోగించుకునే రేటు, 5. సామాజిక అభివృద్ధి సూచికలు)

72. భారతదేశంలో ఆర్థికాభివృద్ధి సూచిక ఆధారంగా ప్రథమ స్థానంలోనున్న రాష్ట్రం (పంజాబ్)

73. ఆర్థికాభివృద్ధి సూచిక ఆధారంగా ఆంధ్రప్రదేశ్ ఎన్నో స్థానంలో ఉంది (5 వ)

74. పారిశ్రామికాభివృద్ధి సూచికల ఆధారంగా ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం (మహారాష్ట్ర)

75. ప్రాంతీయాభివృద్ధి సూచికల ఆధారంగా ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం (పంజాబ్)

76. ప్రాంతీయాభివృద్ధి సూచికల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ ఎన్నో స్థానంలో ఉన్న రాష్ట్రం (10 వ)

77. ప్రాంతీయ అసమానతలు తగ్గించడానికి ప్రభుత్వం వారు చేపట్టినచర్యలేవి

(1. వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి, అభివృద్ధి చేయడం
2. గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టులు
3. పారిశ్రామిక వాడల కార్యక్రమము)

278. ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడు తెలంగాణా, రాయలసీమలలోని వెనుకబడిన ప్రాంతాలకోసం ప్రాంతీయ ప్రణాళికలను అవలంభించడం జరిగింది (1970)

279. ధరల సాధారణ స్థాయిలో నిరంతర పెరుగుదల, డబ్బు విలువ పతనంలో కూడిన స్థితిని ఏమంటారు

(ద్రవ్యోల్బణం)

280. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణం ఉన్నప్పుడు వస్తువుల, సేవల విలువల కంటే దేని పరిమాణం ఎక్కువగా ఉంటుంది

(డబ్బు)

281. ప్రభుత్వ లేక ప్రైవేటు లేక రెండింటి పెట్టుబడి వ్యయం పెరగడం వల్ల మొత్తం డిమాండు నిరంతరాయంగా పెరిగినట్లయితే ఏ ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది

(డిమాండ్ పుల్ ద్రవ్యోల్బణం)

282. డిమాండ్‌పుల్ ద్రవ్యోల్బణం వలన సాధారణ ధరలస్థాయి ఏమౌతుంది (స్థిరంగా పెరుగుతుంది)

283. వ్యయం పెరగడం వల్ల సాధారణ ధరలస్థాయి స్థిరంగా పెరిగినపుడు ఏ ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది

(కాస్ట్-పుష్ ద్రవ్యోల్బణం)

284. హెచ్చు వాస్తవ వేతనాలను డిమాండ్ చేయడం కాని, యాజమానులు తమ లాభాలను పెంచుకోవాలనుకోవడం కాని, దిగుమతుల ధరల పెరుగుదల అనేవి ఏ ద్రవ్యోల్బణానికి కారణంగా చెప్పవచ్చు

(కాష్-పుష్ ద్రవ్యోల్బణం)

285. అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాలకు ఏ ద్రవ్యోల్బణం వర్తిస్తుంది (డిమాండ్ పుల్ ద్రవ్యోల్బణం)

286. డిమాండ్ పుల్ ద్రవ్యోల్బణానికి కారణమేమి

(లోటు ద్రవ్య విధానం)

287. అభివృద్ధికి సూచికగా మానవాభివృద్ధి సూచిక ఉండాలని సూచించినవారు (అమర్త్యసేన్)

288. మానవాభివన్నద్ధి సూచిక అనగా (జీవన పరిమాణం, సాధారణ ఆరోగ్యస్థాయి, అక్షరాసత్యతా రేటు, విద్య, పారిశుద్ధ్య సదుపాయాలతో పాటు తలసరి ఆదాయంతో కూడిన మిశ్రమ సూచిక)

289. అభివృద్ధి, అభివృద్ధి రాహిత్యాలను కొలిచే సాధనంగా ఏ సూచికను అందరు అంగీకరించారు

(మానవాభివృద్ధి సూచిక)

290. నిర్మాణ సంబంధమయిన ద్రవ్యోల్బణం --- వల్ల విజృంభించి వుంది (వినిమయ సంబంధాలు సాధారణ ధరల స్థాయిని, ఒక స్థిరమైన పద్ధతిలో పెంచడం వల్ల)

291. ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ఏర్పడే ద్రవ్యోల్బణాన్ని ఏమంటారు

(నిర్మాణ సంబంధమైన ద్రవ్యోల్బణం)

292. భారీ, మధ్యతరహా, చిన్న తరహా ప్రాజెక్టుల మధ్య దూరాన్ని తగ్గించడానికి ఏ పథకాన్ని కాలాంతరంలో ప్రవేశపెట్టారు

(కమాండ్ ఏరియా అభివృద్ధి పథకం)